

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 221 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 08, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# అవినీతి అంతం సాధ్యమయ్యేనా..?

ప్రధాన శాఖలను భ్రష్టు పట్టిస్తున్న అవినీతిపరులు

ఏసీబీ అధికారులు దాడులు చేస్తున్న ఎందుకు సిగ్గు రావడం లేదు

మితిమీరిన సంపాదన కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు

ప్రభుత్వ ఉన్న అధికారులు ప్రభుత్వ కాంట్రాక్టు పనులను వ్యాపారంల వాడుకుంటున్నారు

ఉన్నతాధికారుల్లో ఎక్కువ శాతం కింది స్థాయి ఉద్యోగులను బలి చేస్తున్నారు

అవినీతి నిరోధక శాఖ అధికారులు పై స్థాయి అధికారులను పట్టుకోలేకపోతున్నారు

అవినీతి సామ్రాజ్యానికి ఆప్తులుగా నిలుస్తున్నది ఎవరు

ప్రభుత్వాల సొమ్మును అవినీతి రూపంగా మార్చడానికి అధికారులు తెగదిప్పల పడుతున్నారు

తప్పులను కింది స్థాయి అధికారులపై నెట్టేసి శుభ్రంగా తప్పించుకుంటున్న ఉన్నత అధికారులు

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్ర ఖజానా కాంట్రాక్టు పనుల రూపంలో పక్కదారి పడుతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మండిపడ్డారు. అవినీతిపరులపై ప్రభుత్వ చర్యలకు పదును లేకపోవడంతో ప్రభుత్వ అధికారులకు భయంలేకుండా పోతుందన్నారు. చివరకు సామాన్య మహిళలు కష్టపడి పనిచేసిన మెస్ కాంట్రాక్టు డబ్బులను సాంకేతికంగా కాజేసి చిత్రహింసలు పెడుతున్న అధికారులు లేకపోలేదన్నారు. అవినీతి సొమ్ముతో ఎలాంటి తప్పులనైనా ఒప్పులు చేసుకునే ప్రయత్నాలు రాష్ట్రమంతా సాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సొమ్మును నిలువునా దోచుకుంటున్న అవినీతిపరులను కొంతమంది పోలీసు ఉన్నతాధికారులు వెంటాడి వేటాడి పట్టుకొని వాళ్ల అక్రమ ఆస్తులను బయపెడుతున్నార న్నారు. అదే సందర్భంలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మరి కొంతమంది అధికారులు

- మిగతా 2లో..





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





## అవినీతి అధికారుల భరతం పట్టండి

# కన్నుల పండుగగా కాన్వకేషన్

స్నాత కోత్సవం విజయానికి సమిష్టి కృషియే ప్రధాన కారణం

అంగరంగ వైభవంగా నిర్వహించిన కేయూ అధికారులు

కట్టుదిట్టమైన వలయంలో కొనసాగిన కార్యక్రమం

విద్యా ప్రమాణాలకు పెద్దపీట వేసిన కేయూ అధికారులు

కేయూ అభివృద్ధిని అభినందించిన రాష్ట్ర గవర్నర్

నేడు విశ్వవిద్యాలయానికి సెలవుదినంగా ప్రకటించిన రిజిస్ట్రార్

7




# తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూలై7(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను తెలుసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్ పరీక్షకు మొత్తంగా 71,746 మంది దరఖాస్తు చేయగా.. 64,938మంది హాజరయ్యారు. వీరిలో 58,985మంది (90.83శాతం) అర్హత సాధించినట్లు- అధికారులు వెల్లడించారు. క్వాలిఫై అయిన వారిలో 30,989 మంది అమ్మాయిలు ఉండగా.. 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు.

# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి

డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు

2





# టీబీ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో చర్యలు చేపట్టాలి

టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం పై హనుమకొండ, వరంగల్ జిల్లా ల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశం

వివరాలు 4లో

# మీడియా సంస్థలపై దాడులు చేశారో ఖబడ్దార్

బీఆర్ఎస్ నాయకులకు రామచందర్ రావు వార్నింగ్

మీడియా సంస్థలపై, మీడియా ప్రతినిధులపై, అమాయక

ప్రజలపై దాడులు, బెదిరింపులు చేశారో...

వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవించే పార్టీ బీజేపీ

సమస్యలపై సమరంగా
జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# అవినీతి అంతం సాధ్యమయ్యేనా..

మొదటి పేజీ తరువాయి

అవినీతి లంచాలను విపరీతంగా పెంచి పోషిస్తున్నారన్నారు.అవినీతి పనులకు బహుమానంగా అధికారులు ప్లాట్లు, విల్లాలు అప్పనంగా తీసుకుంటున్నారని పలుచోట్ల జరుగుతున్న రహస్య ఒప్పందాల అవినీతిపరుల పనులు స్పష్టంగా వెల్లడిస్తున్నాయని ప్రజలు బాహాటంగా హెచ్చరిస్తున్నారు .కాంట్రాక్ట్ రూపంలోని పనులు అంటేనే అవినీతిని కొనసాగిస్తున్నాయని అలాంటి కాంట్రాక్టు పనులకు నిధులు మంజూరు చేయించుట కొరకు నాయకులు ఎంతో ప్రయాస పడుతున్నారన్నారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేయబడుతున్న నిధుల వివరాలను అవినీతి అధికారులు గోప్యంగా ఉంచడం దానికి తోడు అధికారులచే మంజూరు చేయబడుతున్న నిధులను కాంట్రాక్టర్లకు ఇవ్వడం కోసం ఖరీదైన కార్లను, ఖరీదైన ప్లాట్లను ఖరీదైన బంగులాలను, ఖరీదైన బంగారు నగలు ఖరీదైన విల్లాలను బహుమానంగా లబ్ధి పొందుతూ బినామీ పేర్ల మీద బోలెడు ఆస్తులను సంపాదిస్తూ పక్కన పెట్టుకుంటున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అర్బన్ డెవలప్మెంట్ రూరల్ డెవలప్మెంట్ ప్రాంతాలను రెండు ప్రాంతాల భాగాలుగా విభాగించి పాలిస్తున్న పరిపాలనలో అధికారుల దోపిడీ ఒకవైపైతే నాయకుల దోపిడీ మరోవైపు సాగుతుందన్నారు.అధిక శాతం ప్రభుత్వ అధికారులు అవినీతి బాటను పడుతుండడంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు వాళ్ల పని వాళ్లు చేసుకుంటూ అవినీతి ఉద్యోగులను సునాయాసంగా పట్టుకుంటూ కటకటాల వెనక్కి పంపడమే కాకుండా ఉద్యోగాలను తొలగిస్తూ చర్యలు చేపట్టి ప్రభుత్వానికి నివేదికలను పంపుతున్నారన్నారు. ఏ శాఖలోనైన అవినీతి అధికారులు అవినీతి నిరోధక శాఖకు ఎంత సునాయాసంగా చిక్కబడుతున్నారో అంత కఠినంగా చర్యలు అనుభవించి తిరిగి ఉద్యోగంలో చేరిపోతు స్వల్ప కాలంలో సునాయాసంగా అవినీతిని పెంచి పోషిస్తున్నారన్నారు. అటు ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇటు తెలంగాణ రాష్ట్రంలో ఏసీబీ అధికారులచే పట్టుకోబడి జైలు జీవితాలను అనుభవించి ఉద్యోగాలను పోగొట్టుకున్న ఉద్యోగుల జాబితాను ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో శాశ్వతంగా నిలిచిపోయే విధంగా నోటీసు బోర్డులలో పొందుపరచాలన్నారు. ప్రభుత్వాధికారులు చేయుచున్న అవినీతి వలన సామాన్య పేద ప్రజలు అధిక ఇబ్బందులు పడుతున్నారన్నారు.పేద ప్రజలకు పనిచేయడంలో అన్ని ప్రభుత్వ శాఖలు అవినీతి సొమ్ము కోసం మొండి చేస్తుండడం వలన ప్రజల జీవితాలు ఎలా బాగుపడగలదని ప్రభుత్వ శాఖల్లోని అవినీతి అధికారులను సూటిగా ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారుల ఉద్యోగ ధర్మానికి కావలసినంత జీతాలు చెల్లిస్తున్నప్పటికిని అధికార దినచర్యలో భాగంగా కాస్తయినా అవినీతి సొమ్మును వెంటేస్కో లేకపోతే ఉద్యోగ ధర్మమే కాదన్నట్టుగా భావిస్తున్న అధికారులు లెక్కలేనంత మంది కలరన్నారు.ప్రభుత్వ పనితీరును ప్రజలకు తెలపడంలో బాధ్యతాయుతను మరిచిపోయిన అధికారులే నేడు అవినీతి నిరోధక శాఖ అధికారుల చేతుల్లో చిక్కుకొని అవినీతి సొమ్మును పుచ్చుకుంటూ పట్టుబడుతున్నారన్నారు వందల సంఖ్యల్లో అవినీతి అధికారులను ఏసిబి అధికారులు పట్టుకుంటుండగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంపై వ్యతిరేక విధానంతో పనులు చేస్తూ ప్రజలకు ప్రభుత్వాలు చేరవేస్తున్న సేవలను అందనీయకుండా అడ్డుపడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఎడబాటును తెప్పిస్తున్నారన్నారు.అధికారుల ఆస్తుల సంపాదనలే అవినీతికి ముఖ్య అధారాలుగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.ఇకనైనా అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి ప్రభుత్వ శాఖల్లో చిన్న స్థాయి ఉద్యోగులను కాకుండా పెద్ద స్థాయి ఉద్యోగులు చేస్తున్న అవినీతిని పసిగట్టి అలాంటి అధికారులను ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో పట్టుకొని శాశ్వతంగా ఉద్యోగంలోకెల్లి తొలగించాలని కోరినారు.11 సంవత్సరాలుగా రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ అధికారులతో పట్టుబడినటువంటి అధికారుల ఆస్తుల వివరాలను ఏసిబి అధికారులు అధీనంలోనికి తీసుకొని సీజ్ చేసిన ఆస్తులను తెలంగాణ ప్రజల ముందుకు తీసుకురావాలని పేర్కొన్నారు.అవినీతిని అన్ని విధాలుగా అంతం చేయాలంటే క్రిందిస్థాయి ఉద్యోగులుపై కాకుండా పైస్థాయి ఉద్యోగులు చేస్తున్న అవినీతిని బాహాటంగా బయటపెట్టాలన్నారు.



# ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి





## క్రీడా వసతులకు నిధులు కేటాయించండి
## కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు సిఎం వినతి

**న్యూఢిల్లీ,జూలై7(జై భీమ్ న్యూస్):**

ఖేలో ఇండియా గేమ్స్–2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ–లో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు– తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఇకపోతే మంగళవారం కూడా సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలోనే ఉండనున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ– కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

## పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
## సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
## జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి

**నిజామాబాద్,జూలై7(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్బంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కీంలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.




# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

## రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి
## డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు

**లక్నో,జూలై7(జై భీమ్ న్యూస్):**



ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ – గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళు తోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి. ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

## పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని
## విచారణలో వెల్లడించిన తహవ్వూర్ రాణా ?

**న్యూఢిల్లీ,జూలై7(జై భీమ్ న్యూస్):**

ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వూర్ హుస్సేన్ రాణా నేరాంగీకరణ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం అతను ఎన్‌ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వూర్‌ను ఎన్‌ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే వెల్లడించింది. ఢిల్లీలోని తీహార్ జైలులో ఎన్‌ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వూర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు– సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు– కూడా అంగీకరించినట్లు– సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్‌ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్‌ఐఏ కస్టడీ లో ఉన్నారు. కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేథం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు– సాగిన నరమేథంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

**కరీంనగర్,జూలై7(జై భీమ్ న్యూస్):**

తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు– చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు–కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు– చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పల్గొన్నారు.

## సంపాదకీయం

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ద చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్ధాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్దతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కల ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు- పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు-, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో విరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

## గ్రామాల్లో పచ్చదనం నెలకొనాలి

**కామారెడ్డి,జూలై7(జై భీమ్ న్యూస్):**

వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. 56 కి.మీ పొడవున్న నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారని అన్నారు.

# ఎల్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు**

**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ లో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపిటిసి, బీసీ సంఘాల నుండి కల్వచర్ల సుదర్శన్ మాట్లాడుతూ తడిత, పీడిత, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి, వికలాంగుల, ఆత్మబంధువు వృద్ధుల, పెద్దకొడుకు వితంతువుల,తోబుట్టువు మాదిగ జాతి ఆరాధ్య దైవం, మాదిగ జాతికి పద్మశ్రీ పురస్కారం అందించిన ఎస్సి, రిజర్వేషన్ల సమాన పంపిణీ పితామహుడు అభినవ్ అంబెడ్కర్ పద్మశ్రీ మందకృష్ణమాదిగకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల బడుగు బలహీన వర్గాల నాయకులు. భారత దేశ చరిత్రలో 31 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాటం తెలుగు నేల మీద ఈదుములోడిలో పుట్టింది. మాదిగ దండోరా ఉద్యమం దేశంలో నూతన సామాజిక విప్లవాన్ని సృష్టించింది. 31 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్, ఉద్యమం అందరికన్నా అట్టడుగున ఉన్నవారికి న్యాయం చేకూరినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుంది డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ స్ఫూర్తితో భారత దేశంలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణమాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం



సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనది. మాదిగ, ఉపకులాల్లో ఆత్మస్థైర్యం. ఆత్మగౌరవానికి నాంది పలికింది. మాదిగ, మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి, అణచివేతకు గురైన కులాల్లో కూడా పోరాట స్ఫూర్తిని నింపిన ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం. ఎక్కడైతే మాదిగలు అవమానించబడ్డారో, ఎక్కడైతే నిందించబడ్డారో.. ఎక్కడైతే ఆత్మగౌరం కోల్పోయారో... కోల్పోయిన చోటనే తిరిగి మంద కృష్ణ మాదిగ ఆత్మగౌరవాన్ని, హక్కుల్ని, మాదిగ జాతికి తలెత్తుకునే విధంగా భారతదేశంలో ఉద్యమాలు నడిపిన మంద కృష్ణ మాదిగ మానవత దృక్పథంతో, మానవత, వాదిగా నడిపిన ఎమ్మార్పీఎస్, ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గుర్తించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం మంద కృష్ణ మాదిగ పొందడం.. మాదిగ జాతికి దక్కిన గొప్ప అరుదైన పద్మశ్రీ పురస్కారం ఎస్సీ వర్గీకరణ సాధించాం.. వెయ్యి యేండ్ల బంగారు భవిష్యత్తు మాదిగ జాతికి అందించిన మందకృష్ణమాదిగ అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామం నుండి ఎవరు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పని చేయకున్న జాతిలో పుట్టిన ఉద్యమకారునిగా ఉండడం మన అదృష్టం అని తెలియజేస్తూ అందరి సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డిపోగుల పాపక్క, రేణుకుంట్ల కవిత, శ్రీనివాస్ రాజన్న, రాజన్న తిరుపతి, సారయ్య, మునిగాల కొమురయ్య, వెలిసోజు పాపయ్య, సతీష్ చిట్యాల కమలాకర్, ఎర్ర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు ట్రంప్ సుంకాల హెచ్చరిక

**బ్రిక్స్ దేశాలపై అదనంగా పదిశాతం విధింపు**

**వాషింగ్టన్,జూలలై7(జై భీమ్ న్యూస్):**

వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు అని ట్రంప్ స్పష్టంచేశారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలతో జతకట్టే దేశాలపై అదనంగా 10శాతం సుంకం విధించనున్నట్లు- ట్రంప్ ప్రకటించాడు. అమెరికన్ వ్యతిరేక విధానాలతో జతకట్టే ఏ దేశానికైనా అదనంగా 10శాతం సుంకం విధించబడుతుంది. ఈ విధానానికి ఎటువంటి మినహాయింపులు ఉండవని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్న ట్రంప్ అమెరికన్ వ్యతిరేక విధానాలు ఏమిటన్నవి వివరించలేదు. బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా మరియు దక్షిణాఫ్రికాలు 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో దాని సభ్యులు, భాగస్వాములు మరియు అవుట్‌రీచ్ ఆహ్వానితులు పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విచక్షణారహిత దిగుమతి సుంకాలను బ్రిక్స్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ కూటమి 2009లో జరిగిన దాని మొదటి శిఖరాగ్ర సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారతదేశం మరియు చైనాలున్నాయి. తరువాత ఈ కూటమి దక్షిణాఫ్రికాను చేర్చుకుంది. గత సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేషియాలను సభ్యులుగా చేర్చింది. బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. రియో డి జనీరో నగరంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఇందులో భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించి నట్లు వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రపంచ దేశాలతో ట్రేడ్ డీల్స్ అంశం పైనా ట్రంప్ పోస్ట్ చేశారు. వాణిజ్య చర్చలకు సంబంధించి సోమవారం నుంచి పలు దేశాలకు లేఖలు పంపించనున్నట్లు- తెలిపారు. కొత్త టారిఫ్‌లు, అమలు తేదీని అందులో స్పష్టంగా పేర్కొన్నట్లు- వెల్లడించారు. మరోవైపు, ఈ నూతన వాణిజ్య సుంకాల తాత్కాలిక నిలిపివేతను అగ్రరాజ్యం మరికొన్ని రోజులు పొడిగించింది. తొలుత జులై 9 డెడ్‌లైన్ ఉండగా.. తాజాగా ఆగస్టు 1 నుంచి నూతన టారిఫ్‌లను అమలుచేయనుంది. ఈమేరకు అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ధ్రువీకరించారు. దీంతో అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చల కోసం ఇతర దేశాలకు మరింత సమయం లభించినట్లయ్యింది. ప్రస్తుతం అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య ఒప్పందాలను నిర్ణయించే పనిలో నిమగ్నమై ఉన్నారు. అందువల్ల కొత్త టారిఫ్‌లు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లుట్నిక్ వెల్లడించారు.



## రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు



**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**

రాయపర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల కో- ఇన్చార్జ్ వశపాక కుమార్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం పద్మశ్రీ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి మరియు విహెచ్పిఎస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ జిల్లా ధర్మయ్య మాదిగ జండావిష్కరణ చేసి మాట్లాడుతూ ఏడో తారీఖు జులై 7న 1994 ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామంలో 20 మందితో గౌరవ శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఏర్పడిన మాదిగ దండోరా ఉద్యమం అంచలంచలుగా ఎదిగి ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో అనేకమంది పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ఈ దేశ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ప్రశంసలు పొంది దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ గారు ఈ స్థాయికి ఎదిగిన ఆత్మగౌరవ జెండా ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా మందకృష్ణ మాదిగ అన్నగారి నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో...లి దళిత రత్న అవార్డు గ్రహీత గబ్బెట బాబు మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఐత అనిల్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గారే నరేష్, కో- కన్వీనర్ పీరని రాజు, ఐత కుమార్, మండల నాయకులు కుమార్, గారే కర్ణాకర్,ఐత భాస్కర్, కుమార్, బచ్చలి యాకయ్య,లింగాల దిలీప్,ఐత చందు,జేరిపోతుల ప్రవీణ్,జేరిపోతుల పరుశరాం, దర్గయ్య, ఐత కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంపదను పునరుద్దరణ

**నిజామాబాద్,జూలై7(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అధికారులకు షాకిచ్చిన సామాన్యుడు..

### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రభుత్వాధికారులకు ఓ సామాన్యుడు షాకిచ్చిన ఘటన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ఇవాళ ఉదయం చోటుచేసుకుంటుంది. గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి తన ఇంటిని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి అద్దెకు ఇచ్చాడు. అయితే, 2022 నుంచి ఇప్పటి వరకు ఆఫీసుకు సంబంధించి అద్దెను అధికారులు చెల్లించడం లేదు. ఈ విషయంలో రాజు తనకు రావాల్సిన అద్దెను ఇప్పించాలంటూ పలుమార్లు మొర పెట్టుకున్నాడు. ఉన్నతాధికారులను కూడా కలిశాడు. అయినా, వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఇవాళ ఉదయం రాజు కార్యాలయంలోకి ఎవరూ వెళ్లకుండా తాళం వేశాడు. అద్దె చెల్లించేంత వరకు తాళం తీసేది లేదని.. మూడున్నరేళ్ల బాకాయిలను వెంటనే చెల్లించాలని భీష్మించుకు కుర్చున్నాడు. అయితే, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు తాళం వేయడంతో ఆయా రిజిస్ట్రేషన్లకు ఇవాళ స్లాట్ బుక్ చేసుకున్న జనం ఆఫీసు బయటే నిలబడి పడిగాపులు కాస్తున్నారు. అయినా, కార్యాలయానికి ఇళ్లు తీసుకుని అద్దె చెల్లించకపోవడం ఏంటని అధికారులపై పలువురు మండిపడుతున్నారు.

## రాష్ట్ర గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన వరంగల్ సీపీ



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించే స్నాతకోత్సవానికి పాల్గొనేందుకు ఈ రోజు ఉదయం కాజీపేట నిట్ కళాశాల అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసింగ్ పనితీరును గవర్నర్ సీపీని అడిగి తెలుకున్నారు.

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఘన స్వాగతం పలికిన మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్లు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ ఎన్ఐటి కి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, టీజీఎస్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా ఛైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవ వేడుకలకు రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల చాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ వరంగల్ ఎన్ఐటీకి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు స్వాగతం పలికిన వారిలో వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ బిద్యాధర్ సూబుది, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవీ. శ్రీనివాస్ రావు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.



# సంతాపసభలో పాల్గొన్న డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాల మండలం మల్లక్కపేట శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి స్మరణలో వరంగల్ ఉమ్మడి జిల్లా స్వేరోస్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన స్వేరో పలకరింపు,సంతాప సభలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. మొదటగా పరకాల బస్టాండ్ కూడలి నుండి ర్యాలీతో ఏకు శ్రీవాణి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం శ్రీవాణి మృతి ప్రభుత్వ హత్యే అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మొదటగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి తదుపరి శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపసభను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్వేరోస్ నాయకులు,నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో చర్యలు చేపట్టాలి

**టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాలలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల తీరుతెన్నులపై రెండు జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలనకు ఇరు జిల్లాల కలెక్టర్లు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. దేశంలో టీబీ వ్యాధి నిర్మూలననే లక్ష్యంగా ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం తీసుకువచ్చారని అన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం కావాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను దాతల ద్వారా అందించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో దాదాపుగా 9లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. ఇందులో 1.98 లక్షల మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, వీరందరిని స్క్రీనింగ్, ఎక్స్ రే చేసి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 6923మంది కి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, ఇందులో 1389 మందికి ఎక్స్ రే పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎక్స్ రే పరీక్షలలో ప్రభుత్వ వైద్యశాలలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులనూ భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తో పాటు పీఎంఎస్ఎస్వై , పరకాలలో ఏరియా ఆసుపత్రి, హనుమకొండలో టీబీ ఆసుపత్రి ఉన్నాయన్నారు. హనుమకొండలోని టీబీ ఆసుపత్రి, పరకాలలోని ఏరియా ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 720మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి టీబీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 204979 మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, అందులో 5389మందిని ఇప్పటివరకు పరీక్షలను నిర్వహించడం జరిగిందని, ఇందులో 176 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 594మంది క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు రూ. 60వేలు, వరంగల్ జిల్లాకు రూ. 40వేలను టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లను అందించేందుకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, అదేవిధంగా డాక్టర్ వాసవి రాకేష్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లాకు రూ. 50 వేలను, డాక్టర్ వంగ హేమంత్ రెడ్డి రూ.20వేలను రాష్ట్ర గవర్నర్ సమక్షంలో కలెక్టర్లకు అందజేశారు. ముందుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేయగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, బిల్లా రమణారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, డాక్టర్ ఆచార్య, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.




## బంజారా ప్రముఖులను ఘనంగా సన్మానించిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్- గిరిజన సంఘాల నాయకులు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హన్మకొండ హనుమాన్ డబ్బాల దగ్గర ఆఫీస్ లో వరంగల్ సిటీ లో ఉంటున్న పదోన్నతులు పొందిన, పదవి విరమణ పొందిన బంజారా ప్రముకులు గవర్నమెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియమికమైన భూక్య వెంకట్రామ్ నాయక్ ని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నుండి అడిషనల్ డైరెక్టర్ గా ప్రమోషన్ పొందిన దరవత్ శరత్ నాయక్‌ను, టి.ఎన్.జి.ఓస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన బి.రాము నాయక్ ను టి.ఎన్.జి.ఓ రాష్ట్ర ఈసీ నెంబర్ గా ఎన్నికైన లాల్ నాయక్ ను, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన లునవత్ దాస్య నాయక్‌ను, కోర్ర ధరమ్ సింగ్, పదవీవిరమణ పొందిన గ్రేటర్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్, బి. హరిలాల్, జిసిసి మేనేజర్ లు డి. జగ్రామ్, జిసిసి సేల్స్ మెన్ గా రిటైర్డ్ అయినందున బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ మరియు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో వి ఎన్ నాయక్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా ఆర్డిఓ డి.ఎస్ వెంకన్న నాయక్, ఎసిపి నందిరాం నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పోరిక జవహర్ లాల్ నాయక్, జై సింగ్ రాథోడ్, వాంకుడోత్ వీరన్న నాయక్, బానోత్ జవహర్ లాల్ నాయక్, రామ్ చందర్ నాయక్, తేజావత్ జవహర్ లాల్, కేయూ ప్రొఫెసర్ పోరిక రమేష్ నాయక్, ఎస్సీ ఎస్టీ అట్లా సిటీ మెంబర్ ఎన్. జవహర్ లాల్, పాడియా గాంగు నాయక్, అడ్వకేట్ పోరిక సమ్మయ్య నాయక్, పోరిక ఉత్తంకుమార్ నాయక్, అడ్వకేట్ రాజు నాయక్, అడ్వకేట్ లావుడియా గోవర్ధన్, ఎస్టిఎసి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఏం. రమేష్ నాయక్, లావుడియా రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బలాకా - విజయామాతగా భద్రకాళి అమ్మవారు భక్తులకు దర్శనం

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పన్నెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 05-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట తిథిమండల దేవతా యజనంలో భాగంగా కాళ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని "బలాకా" గాను షోడశీ క్రమాన్ననుసరించి జ్ఞానశక్తిని "విజయామాత" గాను అలంకరించి పూజారాధనలు జరిపారు. దశమహావిద్యలలో అద్యవిద్యయైన కాళ సపర్యా క్రమంలో ద్వాదశికి అధిదేవత బలాకా. ఈ బలాకా అమ్మవారు భద్రకాళి అమ్మవారి భక్తుల యొక్క శత్రువులపై పిడుగుల వర్షాన్ని కురిపించి శత్రు నాశనం చేస్తుంది. విజయా అమ్మవారి భద్రకాళీ భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తుంది. కావున భక్తులు బలాకా అమ్మవారిని విజయా అమ్మవారిని శత్రునాశనం, విజయప్రాప్తి కోసం ఆరాధిస్తారు.



# ఆరోగ్య కేంద్రాలు - ఆసుపత్రులలో అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూడాలి





**ఔషధ మందులు, సంబంధించిన రికార్డుల నిర్వహణ, ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు మరింత మెరుగ్గా ఉండాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఫార్మసీ ఆఫీసర్స్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ ఫార్మసీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య గారు జిల్లాలో ఉన్నటువంటి మందుల లభ్యతను ఈ ఔషధీ పోర్టల్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు ఫార్మసీ ఆఫీసర్స్ సమన్వయంతో పని చేయాలని, అందుబాటులో ఉన్న మందుల వివరాలు ప్రతిరోజు వైద్యాధికారికి తెలియజేయాలని ఏ ఏ మందులు అందుబాటులో ఉన్నాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ సెంట్రల్ మెడికల్ స్టోర్ కు ఇండెంట్ చేయాలని, ఈ ఔషధీ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని, గడువు తేదీని గమనిస్తూ వినియోగించాలని వ్యాక్సిన్ లను సరియైన రీతిలో భద్రపరచాలని ఆమె సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవుట్ పేషెంట్ రిజిస్టర్లు ఒకే పద్ధతిలో నిర్వహించేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. రోగులకు మందులు ఏ విధంగా వాడాలనేది వివరించాలన్నారు. ఆన్లైన్లో నమోదు చేయడానికి ఇంటర్నెట్ వసతి కల్పించడానికి పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, సెంట్రల్ మెడికల్ స్టోర్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ నలిని, ఫార్మసీ ఆఫీసర్ ఉప్పు భాస్కర్ రావు, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, జిల్లా ఫార్మసీ స్టోర్ ఇంచార్జ్ శరత్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కి అందజేయడం జరిగింది.

## దేవరుప్పుల ఎపిఓ కమ్మగాని శ్రీనివాస్ గౌడ్ మృతి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

**కమ్మగాని శ్రీనివాస్ గౌడ్ మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**జాతీయ ఉపాధి హామీ జీతాలు రాక రాక, మనోవేదనకు గురి అయి కమ్మగాని శ్రీనివాస్ గౌడ్ మృతి.**

**ప్రతి నెల ఒకటవ తారీఖునే అందరికీ జీతాలు ఇచ్చామని పొంకనాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒక్కటి.. చేసేది ఒక్కటి..**

**ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..**

**జనగామ జిల్లా జై బీమ్ న్యూస్**



దేవర్పుల మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోఎపిఓ గా విధులు నిర్వహిస్తున్న కమ్మగాని శ్రీనివాస్ గౌడ్ గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల వలన మనస్థాపానికి గురై సోమవారం ఉదయం గుండె పోటుతో మరణించడం జరిగింది . విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని అన్నారు. ఎన్నికల వేల ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కగానే ఉద్యోగులకు కనీసం వేతనాలు కూడా ఇవ్వకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీసే పాలన ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతుంది అని వారు అన్నారు.

## గవర్నర్ చేతుల మీద పట్టా అందుకున్న డాక్టర్ జెట్టి రాజేందర్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ 23వ కాన్వకేషన్ లో భాగంగా పొలిటికల్ సైన్స్ లో పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్ ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టు పంచాయతీ రాజ్ ఇన్స్టిట్యూషన్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ఆయన సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ లభించింది. 23వ కాన్వకేషన్ లో భాగంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్య అతిథి శ్రీనివాస్ రెడ్డి, వీసీ ప్రతాప రెడ్డి నుండి పట్టా అందుకుంటున్న డా. జట్టి రాజేందర్.

## గ్రూప్-1 పై వాదనలు పూర్తి

హైదరాబాద్ : తెలంగాణ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని పిటిషనర్లు కోరారు. లేదంటే మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు గతంలో గ్రూప్-1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపి-కై-న కొందరు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న కుమారస్వామి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




కేయులో జరిగిన స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పి. హెచ్.డి అందుకున్న కుమారస్వామి. కేయులో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో గత 17 సంవత్సరాలుగా పని చేస్తున్న ఎస్.కుమార స్వామికి గవర్నర్ చేతుల మీదుగా పి.హెచ్.డి పట్టాను అందుకోవడం జరిగింది. మడికొండ గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించాడు. చిన్న నాటినుండి ఆటల పై ఆసక్తి తో కబడ్డీ జాతీయ స్థాయిలో ఆడి కేయు అంతర్ విశ్వ విద్యాలయాలలో పాల్గొనే కబడ్డీ టీమ్ లకు 20 సంవత్సరాలుగా కోచ్ గా వ్యవహరిస్తున్నారు. అంతే కాకుండా కేయూ హాస్టల్ జాయింట్ డైరెక్టర్ గా కూడా పనిచేస్తున్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా కూడా పనిచేస్తూ విద్యార్థి విద్యార్థినులను సమాజ సేవ వైపు నడిపించేస్తు అంకిత భావము దేశ భక్తిని పెంపొందిస్తూ పలు కార్యక్రమాలలో పాల్గొనేటట్లు



చేస్తున్నారు. వారు చిన్ననాటి నుండి ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి విభాగాల్లో మక్కువను పెంచుకొని 1991 రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొని అనాటి రాష్ట్రపతి వెంకట రామన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను మన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు అందించాడు. అంతే కాకుండా విద్యా ర్థి స్థాయినుండి పాటలపై మక్కువ చూపి ఆనాటి గవర్నర్ రంగరాజన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. ఎస్ కుమార్ జానపద ఆణిముత్యాలు అనే ఆడియో క్యాసెట్ ను కూడా విడుదల చేసి ఆనాటి మన ఎస్పీ చేతుల మీదుగా విడుదలా చేసారు. ఒక్క మాటలో చెప్పాలంటే అన్ని రంగాల్లో ప్రతిభ కలవారు ఆటలు, పాటలు, చిత్రలేఖనం, ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి, సోషియల్ యాక్టివిటీస్ లో పొలిటికల్ సైన్సు మన కేయూ క్యాంపస్ విద్యార్థిగా యూనివర్సిటీ నుండి పాల్గొని మంచి పేరు ప్రఖ్యాతులు సాధించారు.

## పుట్టినరోజున రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న నోమానుద్దీన్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 47వ డివిజన్ కు చెందిన మహమ్మద్ నోమానుద్దీన్ కి గోల్డ్ మెడల్ పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల అందుకోవడం జరిగింది. సోమవారం నోమానుద్దీన్ పుట్టిన రోజు కావడంతో టైగర్ యూత్ ఆధ్వర్యంలో 47వ డివిజన్ లో కేక్ కట్ చేసి సన్మానం చేయడం జరిగింది. అలాగే 47వ డివిజన్లో అప్నా పాన్ షాప్ ప్రారంభోత్సవానికి కార్యక్రమానికి పాల్గొన్న టిపిసిసి మాజీ కార్యదర్శి తోపాటు టైగర్ యూత్ సభ్యులు జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ బిలాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్, షబ్బీర్, తబ్బు, ఎండి ముస్తాక్, ఎండి అస్లం షేక్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషిచేయాలి భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, జై భీమ్ న్యూస్**

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది బాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా, పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలనీ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం లబ్ధిదారులకు స్పష్టతనివ్వాలి

**అంకెశ్వరపు రామ చందర్ రావు**

**గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షుడు**

**గ్రేటర్ వరంగల్ జై భీమ్ న్యూస్**




పేద బడుగు బలహీన వర్గాల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలోని ఇ%శీ%దిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన సందర్భంలో లబ్ధిదారుల ఎంపిక కాబడిన వారు ఇంటి నిర్మాణంలో ముందుగా ముగ్గు పోయడంలో కొంత జాప్యం అగుచున్నది. ఎవరైతే ఇండ్ల నిర్మాణకొరకు గతంలో వారు రెండు మూడు గదుల కొరకు బేస్ మెంట్ నిర్మించి వారి వద్దా ఆర్థిక ఇబ్బందులతో అలాగే వదిలారని, ఇప్పుడు అ బేస్ మెంట్ ను కలుపుకొని తెలంగాణ ప్రభుత్వం చెప్పిన విదంగా 400 నుండి 600 స్క్వేర్ ఫీట్ వరకు వారు నిర్మించుటకు వారికీ వెసలుబాటు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంతి రెడ్డికి ఇక కాపాడిన లబ్ధిదారుల తరఫున, అలాగే కొంత మందికి 40గజాలు, 30గజాలు మాత్రమే ఖాళీ స్థలం వుంది. వారికోరాకు కూడా స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేసి ఇవ్వాలని గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షులు అంకేశ్వరపు రామ చందర్ రావు కొరారు. ఇదే అదునుగా సందిలో సడెమియా లాగా భవన నిర్మాణ కార్మికులు వారి ఇష్టం వచ్చినట్టుగా రేట్లు పెంచిందని, దానిని కూడా కట్టడి చేయాలనీ రామ చందర్ ఒక ప్రకటనలో కోరారు.

## సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**



**జగిత్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# లంచం కేసులో మిర్యాలగూడ డిప్యూటీ తహశీల్దార్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



నల్లగొండ జిల్లా పౌర సరఫరాల శాఖలో మిర్యాలగూడ విభాగానికి చెందిన డిప్యూటీ తహశీల్దార్ షేక్ జావీద్ అవినీతి కేసులో పట్టుబడ్డాడు. ఆయన తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, స్వాధీనపరచిన మూడు వాహనాలకు సంబంధించి పంచనామా నిర్వహణ చేసి నివేదికను న్యాయస్థానానికి పంపించేందుకు బాధితుడిని లంచం కోసం డిమాండ్ చేశాడు. ఆధికారిక వివరాల ప్రకారం, షేక్ జావీద్ మొదటగా రూ. 1,00,000 లంచం డిమాండ్ చేసి, తర్వాత రూ. 70,000 కు తగ్గించాడు. ఈ మేరకు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా, తెలంగాణ అవినీతినిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు 2025 జూన్ 7న కేసు నమోదు చేసి, ఆయనను అరెస్ట్ చేశారు.

# బల్దియా కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి



వరంగల్, జై భీమ్ న్యూస్

జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ గా పదవి భాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం రోజున కుడా కార్యాలయంలో చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వారి ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ వారికి పుష్ప గుచ్ఛాలు, పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.

# సమాచార హక్కు చట్టం 2005 తుంగలో తొక్కిన ఆపిలేటు అధికారి

**సమాచారం ఇవ్వను అని మొండిగా సమాధానం సీకేఎం కాలేజ్ ఆర్.టి.ఐ అప్పీలేట్ అధికారి**

వరంగల్, జై భీమ్ న్యూస్



సమాచార హక్కు చట్టం 2005 కింద వరంగల్ సి కె ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది సీనియర్ జూనియర్ ప్రొఫెసర్లు లెక్చలర్లు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ఎంతమంది పనిచేస్తున్నారు అని సమాచార హక్కు చట్టం 2005 ద్వారా గత నాలుగు నెలల ముందు జన్ను అనిల్ కుమార్ ఆర్టిఐ ద్వారా సమాచారం అడగగా ఆర్టిఐ అప్పిలేట్ అధికారి 45 రోజులు దాటిన తర్వాత నువ్వు మళ్ళీ ఆర్.టి.ఐ అప్పిలేట్ అధికారి కు ఇవ్వాలి మళ్లీ 45 రోజుల తర్వాత ఇస్తాము అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న ఆర్.టి.ఐ అప్పిలేట్ ఆఫీసర్ సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలకు ఇచ్చే సమాచారం విద్య వ్యవస్థలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఏంటి నాలుగు నెలలు గడుస్తున్న ఎందుకు ఇవ్వటం లేదని అడగగా ఆర్టిఐ ద్వారా సమాచారం ఇవ్వకుంటే ఏమవుతుంది మా ఉద్యోగాలు పోతాయా లేదా సస్పెండ్ అవుతామా అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్న ఆర్టిఐ అప్పిలేట్ ఉద్యోగి అసలు నాలుగు నెలల నుండి ఏం చేస్తున్నారు ఉద్యోగ విధులకు హాజరవుతున్నారా లేక ఇంట్లో కూర్చున్నారా ప్రజలకు సమాచారం హక్కు చట్టం 2005 ప్రకారం ప్రజలకు సమాచారం ఇవ్వరా కలెక్టర్ కు కంప్లీట్ చేస్తామని అంటే చేసుకోండి మేము సమాధానం చెబుతాము అని వ్యంగ్యంగా వ్యవహరిస్తున్న అధికారి ఇలాంటి అధికారులపై వెంటనే ప్రభుత్వ వైస్ ఛాన్సర్ కఠిన చర్యలు తీసుకోవాలని మా విన్నపం.

# ఎంజెపిలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సునీత**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాజీపేట మండలం సోమిడిలోగల మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 2025-2026 విద్యా సంవత్సరానికి గాను కంప్యూటర్ సైన్స్, కామర్స్ విభాగాలలో బోధించడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అర్హత గల అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో సహా కళాశాలకు ఈనెల 9వ తేదీన హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సునీత ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9471685294 నంబర్ ను సంప్రదించగలరు.

# గురుకులాల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై నిరసన సభ..

**శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్ :









కేసిఆర్ ఆనవాల్లు చెరిపేసే బిజీలో రేవంత్ రెడ్డి, గురుకులాలపై నిర్దయగా రేవంత్ సర్కార్ రేవంత్ రెడ్డి ఇంట్లో పిల్లలు వంటలు వండుతారా? ముఖ్యమంత్రి కుటుంబంలో పిల్లలు టాయిలెట్లు కడుగుతారా? కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చక్కగా తరగతి గదుల్లో చదివే పిల్లలను వంటగదుల్లోకి పంపుతుంది. టాయిలెట్లు కడగాలని చెబుతుంది. పుస్తకాలు ఇచ్చి నోట్ బుక్స్ ఇవ్వని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్. అంగీ ఇచ్చి లాగులు ఇవ్వని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. కనీసం పిల్లలకు షూస్ కూడా ఇవ్వడం లేదు. ప్రతి గురుకుల పాఠశాలలో మానసిక వైద్య నిపుణులను నియమించాలంటే వినడం లేదు. కేవలం సంవత్సరానికి 2.5 కోట్లు లేవా? అందాల పోటీలకు 200 కోట్లు మాత్రం ఉంటాయా? విద్యాశాఖ ఇతరులకు అప్పగించండి లేదా సామూహిక రాజీనామాలు చేయాలని డిమాండ్. సంక్షేమం చేతకాదు,పరిపాలన చేతకాదు,రైతులను ఆదుకోవడం చేతకాదు. సన్మానాలు జరగాల్సిన పిల్లలకు సంతాప సభలు జరుగుతున్నాయి. పిల్లల మెడలో బంగారు,వెండి పతకాలు ఉండాలి కానీ రేవంత్ సర్కార్ లో ఉరితాళ్లు వేలాడుతున్నాయి. నేర చరిత్ర ఉన్న వ్యక్తి,89 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తి, ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ వ్యక్తి ముఖ్యమంత్రి హోం మంత్రి గా ఉన్నడు, అందుకే రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19 మాట్లాడే హక్కు ,జీవించే హక్కు లేకుండా చేస్తున్నాడు. ములుగులో బీఆర్ఎస్ సీనియర్ నేతలను అరెస్ట్ చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు, శ్రీవాణి మెరికలాంటి అమ్మాయి. భవిష్యత్ లో శ్రీవాణి ఐఏఎస్ ఐపిఎస్ అయ్యేది. రేవంత్ పాలనలో వారంలో ముగ్గురు పిల్లలు మరణం. పిల్లలకు ఏం జరిగినా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని కార్యదర్శి ఆదేశం. పాఠశాలలో అకౌంట్ లో లక్ష రూపాయలు కూడా లేకపోవడం దారుణం. స్వప్న నిమ్స్ లో చికిత్స పొందుతుంటే ఒక్క టీచర్ కూడా లేరు. అమ్మాయిల కోసం భువనగిరిలో పెట్టిన ఆర్మీ కాలేజ్ మూత పడ్డది. కావ్య భువనగిరిలో చదివి దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో అధికారిణిగా సెలెక్ట్ అయ్యింది. కాంగ్రెస్ పాలనలో మాట్లాడితే కేసులు. పెద్ది సుదర్శన్ రెడ్డి ని కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేశారు. ములుగులో ఇందిరమ్మ ఇళ్లు రాలేదని స్టేటస్ పెట్టినందుకు కాంగ్రెస్ వేధిస్తే ఆత్మహత్య చేసుకున్నాడు. జీవించే హక్కు గూర్చి మాట్లాడితే అరెస్టులు. రాహుల్ గాంధీ ఇదే రాజ్యాంగాన్ని పట్టుకొని మాట్లాడుతున్నారు. సామాజిక న్యాయం అంటే గురుకులాల్లో పిల్లలను చంపడమా? పిల్లలతో వంటలు వండించడమా? ప్రతిరోజు 30 మంది పిల్లలు వంట గదిలో పని చేయాలి,30 మంది టాయిలెట్స్ శుభ్రం చేయాలని సెక్రటరీ ఆదేశం. ఈ పిల్లలు ఉన్నత కుటుంబాల నుండి రాలేదు కాబట్టి చిన్నప్పటి నుండే ఈ పనులు నేర్చుకోవాలని ఆదేశాలు. ఈ అంశంపై సంక్షేమ శాఖ మంత్రితో మాట్లాడితే పట్టించుకోలేదు. రేవంత్ రెడ్డి మీ టాయిలెట్లు మీరు కడుక్కుంటారా? మీ పిల్లలతో వంటలు చేయిస్తారా? తల్లిదండ్రులను శత్రువులుగా చూస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్. కేసిఆర్ ప్రభుత్వ సహకారంతో గౌలిదొడ్డి దేశంలోనే అత్యున్నత కేంద్రంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం గౌలిదొడ్డి నుండి విద్యార్థులను పంపించాలని చూస్తే ఆమరణ నిరాహార దీక్ష చేశారు. రాత్రి 10 గంటలకు ఆ విద్యార్థులను ప్రభుత్వం అరెస్ట్ చేయించింది. పిల్లలకు మంచి భోజనం పెట్టాలని నిరంతరం పర్యవేక్షించాలని అసిస్టెంట్ కేర్ టేకర్లను నియమిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వీరిని తొలగించింది. ప్రవీణ్ కుమారే విషాహారం పెట్టించారని మంత్రులు వాకిటి శ్రీహరి,కొండా సురేఖ ఆరోపించారు. కొండా సురేఖ దంపతులే గుండాలను తయారు చేశారు. వరంగల్ జిల్లా మొత్తానికి తెలుసు. కేసిఆర్ 360 నుండి 1000 గురుకులాలు పెట్టారు. కనకం అనిల్,మలావత్ పూర్ణ,ఆనంద్ వంటి వారిని ప్రపంచం మన వైపు చూసేలా కేసిఆర్ చేశారు. ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో రజక బిడ్డ అగసారా నందిని గోల్డ్ మెడల్ సాధిస్తే కనీసం ఆమెను ఎయిర్ పోర్ట్ లో ఆహ్వానం పలకలేదు. నిఖత్ జరీన్,మహమ్మద్ సిరాజ్ కు గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చిన ప్రభుత్వం, నందిని కి మాత్రం ఇవ్వలేదు. పేదింటి పిల్లలు కోట్లు సంపాదించాలని కోడింగ్ స్కూల్స్ పెడితే.. కాంగ్రెస్ సర్కార్ కోడింగ్ స్కూల్ బంద్ చేశారు. ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా గురుకులాల పేరుతో డ్రామాలు. 2500 మంది పిల్లలను ఒకే స్కూల్ లో ఉంచి చదివిస్తారట. సొంత నియోజకవర్గంలోనే ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. ఏకు శ్రీవాణి లాంటి విద్యార్థులు ఇప్పటికీ 90 మంది చనిపోయారు. త్వరలోనే కేసిఆర్ ప్రభుత్వం వస్తుంది మళ్లీ గురుకులాలను బాగు చేసుకుందాం అని ఆశాభావం. చల్లా ధర్మా రెడ్డి మాజీ ఎమ్మెల్యే, పరకాల గతంలో కేసి ఆర్ గారు గురుకులాలకు సంబంధించిన పూర్తి బాధ్యతలు ప్రవీణ్ కుమార్ గారికి ఇచ్చారు. పరకాల నియోజకవర్గానికి ఆరు గురుకులాలు వచ్చాయి. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా ఉండడం దౌర్భాగ్యం. ఇప్పటికీ విద్యాశాఖ రివ్యూ లేదు. రేవంత్ ఏం చేయడం లేదు. కేవలం కేసిఆర్ణ్ఆపకాలు రూపుమాపుతం అని తిరుగుతున్నారు. ప్రచారం తప్ప పని చేయడు రేవంత్ రెడ్డి. విషాహారం తిని చాలా మంది విద్యార్థులు మరణించారు. ఇప్పటికీ గురుకుల పాఠశాలకు ఇప్పటికీ మంత్రి కలెక్టర్ ఎవరూ రాలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే శ్రీవాణి ఆత్మహత్య. కాంట్రాక్టర్లకు ఆరు నెలల నుండి బిల్లులు లేవు. బిల్లు ఇవ్వమంటే పది శాతం కమీషన్ అడుగుతున్నారు. ప్రభుత్వానికి సిగ్గు ఉండాలి. కార్యదర్శికి పిల్లలు బాగా చదువద్దని కోపం ఉందేమో? కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కమీషన్ల ప్రభుత్వం. స్వేరో ఆశయం చాలా గొప్పది. గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

# కేయూ భూములలో కాకుండా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నీ మరెక్కడైనా నిర్మించాలి

**ఉద్యమాలు చేస్తున్న విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టులు**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్





అఖిలభారత ప్రజాతంత్రం విద్యార్థిసమాఖ్య(ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గడ్డం నాగార్జున మరియు విద్యార్థి నాయకులను గవర్నర్ కాకతీయ యూనివర్సిటీ వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని గవర్నర్కి కల్పిస్తామని విద్యార్థి నాయకులను పిలిపించి అక్రమంగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో బంధించారు ఇది ఏ ప్రజాస్వామిక హక్కుల రక్షణ గ్యారంటీ అనేది కాంగ్రెస్ పాలకులు జవాబు చెప్పాలి అని ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి డిమాండ్ చేశారు. ఏదో పెద్ద నేరం గవర్నర్ ను కల్పిస్తామని పిలిచి పోలీస్ స్టేషన్లో వర్ణించడం ఏమిటి ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే అని అన్నారు. మొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిజామాబాద్ కు వచ్చిన సందర్భంగా, కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటన సందర్భంగా కూడా గతంలో కేసిఆర్ బి ఆర్ యస్ పాలనలో జరిగినట్లుగా నే ప్రజా గొంతుకల అణిచివేత నేటి కాంగ్రెస్ పాలనలో జరుగటం కూడా సిగ్గు చేటు అని అన్నారు. విద్యార్థి సంఘాల రాష్ట్ర, నాయకులు ఈరోజు జూలై 7 ఏ లాంటి ప్రజా ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వలేదు కేవలం గవర్నర్ కేయు వేస్తున్న వేల గవర్నర్ ను కలుస్తాం సమస్యను వెనువెంటనే పరిష్కరిస్తారని వివరిస్తాం అని అర్జీ పెట్టుకునేందుకు కల్పిస్తాం అని నాయకులను పోలీస్ స్టేషన్ కి పిలిపించి నేరస్తుల లాగా ఉంచుకోవడం ఏ ప్రజాస్వామిక విధానం అని కాంగ్రెస్ పాలకులు చెప్పాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఐ ఎఫ్ డి ఎస్) మరే విద్యార్థి సంఘమైన వ్యతిరేకం కాదని అది కేయూ స్థలాలలో నిర్మించడాన్నే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. భావితరాలకు యూనివర్సిటీ భూములు చాలా అవసరమని భవిష్యత్తులో పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో కొత్త బిల్డింగులు నిర్మించే అవసరాలు ఉన్నాయని ఉంటాయని కావున వరంగల్ ప్రాంతంలో అనేక ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి వాటిని కబ్జాదారులు భూభాకాంక్షలు చేసుకుంటున్నారు కబ్జాల నుంచి విడిపించి అలాంటి ప్రభుత్వ స్థలాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నీ నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తే ఉద్యమాలు ఉధృతంగా సాగుతాయి తప్ప మధ్యంతరంగా ఆగిపోవు అని గుర్తు చేశారు. గతంలో బిఆర్ఎస్ పాలనలో ఇలా అరెస్టులు సాగిస్తే తీవ్రంగా వ్యతిరేకించన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎందుకు బిజెపి, బి ఆర్ యస్ పాలకుల లాగా నియంతృత్వ విదానాలు అవలంబించి నిర్బంధాలు ప్రయోగిస్తున్నారు అని అన్నారు. ప్రజలకు, రాజకీయ పార్టీలకు మంత్రులు, ముఖ్యమంత్రి వచ్చినప్పుడు తమ సమస్యలను వారి దృష్టికి విజ్ఞాపనల ద్వారా తీసుకుని వెళ్ళే స్వేచ్ఛ, హక్కు రాజ్యాంగ ప్రాథమిక హక్కులలో ఉందని, ఇలా ప్రజా వ్యతిరేక పాలన చేశారు కాబట్టే తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను ప్రజలు ఆదరించకుండా రెండు సార్లు ఓడించిన విధానం మరిచి పోయారా? బిఆర్ఎస్ అనుసరించి న అనేక ప్రజా వ్యతిరేక అవినీతి నియంతృత్వ పాలనలో పౌరహక్కుల అణిచివేత వలన గత ఎన్నికల్లో ఓడించారని ఆ ఓటమి కాంగ్రెస్ గొప్పతనం కాదని అనేక రాజకీయ, పౌరసమాజం చేసిన బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలన పై పోరాట ఫలితం కాంగ్రెస్ అధికార గద్దె పై కూర్చున్నది అనే వాస్తవం గుర్తించాలని. చీటీ మాటికి రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల కనీస ప్రాథమిక హక్కులను అణిచివేతకు పాల్పడితే అవకాశం కోసం కాచుకొని ఉన్న మనువాద కార్పోరేట్ ప్రజా వ్యతిరేక శక్తులు గద్దె ఎక్కుతారు అనె వాస్తవం కాంగ్రెస్ పాలకులు గుర్తించి మసలు కోవాలని , అక్రమ అరెస్టులు, కేసులు, నిర్బంధాలు విరమించుకోవాలని, తక్షణమే విద్యార్థి నాయకులను ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, ఇతర సంఘాలు రాష్ట్ర, జిల్లా నాయకులను విడుదల చేయాలని ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కన్నుల పండుగగా కాన్వకేషన్








## స్నాత కోత్సవం విజయానికి సమిష్టి కృషియే ప్రధాన కారణం

## అంగరంగ వైభవంగా నిర్వహించిన కేయూ అధికారులు

## కట్టుదిట్టమైన వలయంలో కొనసాగిన కార్యక్రమం

## విద్యా ప్రమాణాలకు పెద్దపీట వేసిన కేయూ అధికారులు

## కేయూ అభివృద్ధిని అభినందించిన రాష్ట్ర గవర్నర్

## నేడు విశ్వవిద్యాలయానికి సెలవుదినంగా ప్రకటించిన రిజిస్ట్రార్

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్.:-**

నేటి దేశ యువత పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి) కి సిద్ధంగా కొత్త పరిశోధన మైలురాళ్లను నిర్దేశిస్తున్నారు" అని తెలంగాణా రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవ సందర్భంగా వివిధ ఫ్యాకల్టీ పీహెచ్డీ అభ్యర్థులకు పట్టాలు, వివిధ సబ్జెక్టు ల మొదటి ర్యాంక్ పొందిన వారికీ గోల్డ్ మెడల్స్ ను ప్రధానం చేస్తూ విద్యార్థులు, పరిశోధకులు, ఉపాధ్యాయులు, ఆహ్వానితులు, ప్రముఖులను ఉద్దేశించి, కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియం లో ప్రసంగించారు, ప్రయోగాశాలకే కాకుండా, జీవితంలో కూడా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలి అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం ఉత్తర తెలంగాణాలోనే ఒక మహత్తర విద్యా కేంద్రంగా అబివృద్ధి చెందింది అన్నారు, న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగ్, 151 %-% 200 బ్యాండ్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, దేశం లోనే మూడవ యూఐ గ్రీన్ మెట్రిక్, జాతీయ స్థాయి లో ఫార్మసీ కళాశాల 84 వ ర్యాంకింగ్ ఇవన్నీ విశేష విజయాలు అని, ఇవన్నీ కేవలం వనరుల వల్ల మాత్రమే సాధ్యం కాదు ఉపాధ్యాయులు, పరిశోధకులు, విద్యార్థుల విజన్, పట్టుదల వల్ల సాధ్యం అయినవి అన్నారు, జాతిపిత మహాత్మా గాంధి అనట్టు " విద్య అంటే శరీరం, మనస్సు, ఆత్మ అన్నింటిలోనే అత్యుత్తమని వెలికి తీయడమే", జాతీయ విద్య విధానం 2020 దీశగా ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాల మెరుగుదల దీనికి అనుగుణంగా కృత్రిమా మేధా, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్సు, న్యూట్రిషన్ సైన్సు కోర్సులు కాకతీయ యూనివర్సిటీ లో ప్రారంభించడం అబినందనియం అన్నారు, స్నాతకోత్సవం అంటే ఒక ముగింపు కాదు, ఒక కొత్త ప్రయాణం అని భారత పూర్వపు రాష్ట్రపతి ఎ.పి.జే. అబ్దుల్ కలం అన్న మాటలు గుర్తు చేసారు, భారత ప్రధాని సూచించిన క్రిటికల్ థింకింగ్, క్రియేటివిటీ, కొలాబరేషన్, క్యురియాసిటి, కమ్యూనికేషన్ లాంటి నైపుణ్యాలు 21 వ శతాబ్దపు దిక్సూచి లు అన్నారు, ప్రతి గొప్ప నాయకుడు ఒకప్పుడు విద్యార్థి అన్నారు, ధైర్యంగా ముందుకు సాగాలి, మార్పు ను ఆమోదించాలి, దయ, నైపుణ్యం తో సేవ చేయాలి అన్నారు. ముఖ్య అతిదిగా హాజరైన హైదరాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ సంచాలకులు, శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డు గ్రహిత డాక్టర్ డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ స్నాతకోత్సవం అనేది ప్రతి విద్యార్థి జీవితం ఒక ఆనందభరితమైన క్షణం అన్నారు, మీ విజయానికి కారణమైన తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, మిత్రులకు కృతజ్ఞత గా ఉండాలి అనంరు, గ్రామీణ ప్రాంతం, తెలుగు మాధ్యమం అడ్డంకి కాదు అన్నారు, మన లక్ష్యం ముఖ్యం అన్నారు, కేవలం జ్ఞానం ఉంటె సరిపోదు, దానిని ఎలా ఉపయోగించుకోవాలో తెలియాలి అన్నారు, తన జీవితం అందుకు ఉదాహరణగా చోప్పారు, భారత ప్రభుత్వం యువత అబివృద్ధికి స్కిల్ ఇండియా, పిఎంకెవివై స్టార్ట్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, అటల్ ఇన్నోవేషన్ మిషన్ వంటి కార్యక్రమాలు ప్రారంభించింది అన్నారు, వికసిత్ భారత్ దీశగా ఆలోచించాలి అన్నారు, పరిశోధన ద్వార బలమైన దేశ నిర్మాణం జరుగుతుంది అన్నారు, జాతీయ స్థాయి సంస్థ అయిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ ద్వార తక్కువ ఖర్చులతో మందులు, ఖరోన సమయంలో దేశీయ టీకా, పర్యావరణ హిత న్యాప్కిన్ లు, వ్యర్థాల నిర్వహణ విజయాలు అన్నారు, మంచి వ్యక్తులు గా ఎదగటానికి వినయంగా ఉండాలి, మూలాలు మరచిపోవద్దు అన్నారు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి తన రిపోర్ట్ లో విశ్వవిద్యాలయం గోల్డెన్ జుబ్లీ సంవత్సరం లో స్నాతకోత్సవం జరగటం గొప్ప అన్నారు, విశ్వవిద్యాలయం ఎన్నో మైలురాళ్ళు దాటింది అన్నారు, తెలంగాణా ప్రభుత్వం రూపాయలు 144.00 కోట్ల బ్లాక్ గ్రాంట్, రూపాయలు 50.00 కోట్ల అదనపు గ్రాంట్ మంజూరు చేసింది అన్నారు, దీనిద్వారా విశ్వవిద్యాలయం మౌలిక వసతులు బలోపేతం అవుతాయి అన్నారు, ఇన్ఫోసిస్ సంస్థ కార్పొరేట్ సామజిక బాధ్యత లో భాగంగా 300 కంప్యూటర్ లకు గాను విడుతుల వారిగా అందించింది అన్నారు, గోల్డెన్ జూబిలీ సందర్భంగా విశ్వవిద్యాలయం లో గోల్డెన్ జూబిలీ అకాడమిక్ కాంప్లెక్స్, పి.వి.నరసింహా రావు పరిశోధన, విజ్ఞాన కేంద్రం, 1000 పడకల గర్ల్స్ హాస్టల్, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ లో సెంటినరీ బ్లాక్ ల నిర్మాణానికి ప్రభుత్వానికి డి.పి.ఆర్. పంపినట్టు తెలిపారు, కృత్రిమ మేడా, డేటా సైన్సు, పబ్లిక్ హెల్త్ లాంటి కోర్సులు ప్రారంభిస్తామన్నారు, జాతీయ సేవా పథకం, నేషనల్ కాడేట్ కాడేట్ లు జాతీయ స్థాయి ఉత్సవాలలో పాల్గొన్నారు అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం డ్రగ్ రహిత కాంపస్ అన్నారు, సైబర్ సేఫ్టీ, యాంటీ ర్యాగింగ్, రక్తదాన శిబిరాలు, వన మహోత్సవం నిర్వహించం అన్నారు, దివ్యంగా విద్యార్థిని పారా ఒలింపిక్స్లతకం సాదించారు అన్నారు, అలుమ్ని యూనివర్సిటీ తో కలిసి నడవాలి అన్నారు, ఫార్మసీ, పొలిటికల్ సైన్సు అలుమ్ని లను అబినందించారు, లెర్నింగ్ నిరంతరం జరగాలి అన్నారు, వ్యక్తిత్వమే మనకు బలమైన ఆయుధం అన్నారు, మొత్తం 446 గోల్డ్ మెడల్స్, 374 మంది విద్యార్థులకు పీహెచ్డీ ప్రధానం చేసారు, అంతకుముందు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆడిటోరియం లో బోకే తో స్వాగతం పలికారు, ఎన్ సి.సి. కాడేట్ లు గౌరవ వందనం చేసారు, అనంతరం అకాడమిక్ సెనేట్ మీటింగ్ నిర్వహించారు, గుర్తుగా ఒక ఫోటో సెషన్ చేసారు, పోలీస్ బ్యాండ్ లయబద్ధంగా ప్రోసెషన్ వేదిక మీదకు చేరారు, ఈ కార్యక్రమం లో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ సుకుమారి, ప్రొఫెసర్. ఎం. నవీన్, కే.అనిత రెడ్డి, బాలు చౌహాన్, పుల్లురి సుధాకర్, పూర్వపు ఉప కులపతి లు ఆచార్య ఎన్. లింగ మూర్తి, ఆచార్య బి. వెంకట్ రత్నం, అకాడమిక్ సెనెట్ సభ్యులు డాక్టర్ అంపశయ్య నవీన్, మాణిక్యం, గొల్లపూడి జగదీశ్, డీన్ లు కామర్స్ డీన్ లు ఆచార్య రాజేందర్ కట్ల, సోషల్ సైన్సెస్, ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య బి. సురేష్ లాల్, సైన్సు విభాగాల డీన్ ఆచార్య జి.హనుమంత్, న్యాయ విభాగాల డీన్ ఆచార్య ఎం.శ్రీనివాస్, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య ఎం. సదానందం, పాల్గొన్నారు, గోల్డ్ మెడల్ విద్యార్థుల గ్రూప్ ఫోటో కోసం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పిలువగా, సంబందిత డీన్ లు పీహెచ్డీ అభ్యర్థులను పేరు పేరు న వేదిక మీదకు పిలిచి గవర్నర్, వైస్ ఛాన్సలర్, ముఖ్య అతిది ద్వార పట్టాలు ప్రధానం చేసారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పీహెచ్డీ అభ్యర్థుల, గోల్డ్ మెడల్స్ అవార్డుల కుటుంబ సభ్యులు, గోల్డ్ మెడల్స్ డోనార్ లు, పూర్వపు రిజిస్ట్రార్ లు, విశ్రాంత ఆచార్యులు, వివిధ కమిటీల సభ్యులు, పాల్గొన్నారు. 02. జులై 7 వ తేది (సోమవారం) కాకతీయ విశ్వవిద్యాలయ 23 వ స్నాతకోత్సవమును పురస్కరించు కొని జూలై 8 వ తేది (మంగళవారం) సెలవు ప్రకటించినట్టు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై సీఎం ఇల్లు ముట్టడి

### పి.డి.ఎస్.యూ రాష్ట్ర కార్యవర్గం

### ప్రభుత్వము స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రను మానుకోవాలి

### అరెస్టు చేసిన పి.డి.ఎస్.యూ విద్యార్థి నాయకులను తక్షణమే విడుదల చేయాలి




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

సోమవారం పిడిఎస్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి అన్ని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు పి.డి.ఎస్.యు నాయకులు ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీలలో డొనేషన్ పేరిట ప్రైవేట్ కళాశాలలు పేద విద్యార్థుల నుండి ఎక్కువ మొత్తము ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు రక్తం తాగుతున్నారని తక్షణమే డొనేషన్ పేరు మీద జరుగుతున్న దోపిడీని అరికట్టాలని వర్షపుతాను డిమాండ్ చేశారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే ఈ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయడం లేదని పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం ఈ ప్రభుత్వాలకు తగదని పేద విద్యార్థులు పైతరగతిలకు వెళ్లడానికి కాలేజీలకి సర్టిఫికెట్ కోసం వెళితే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజు కట్టమని పీడిస్తున్నారు ఇందువలన ఫీజు కట్టలేని పేద విద్యార్థులు తక్కువ స్థాయి చదువులకే పరిమితమై విద్యకు దూరమైతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్నదని తన వైఖరిని మార్చుకొని తక్షణమే పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పి.డి.ఎస్.యూ అలుపెరగని ఉద్యమాలకు పండుకుంటుందని ఏ విద్యార్థులైతే బి ఆర్ ఎస్ ను గద్దదింపారు ఆ విద్యార్థులే మీ పతనానికి పూనుకుంటారని హెచ్చరిస్తున్నాం అన్నారు.

## మీడియా సంస్థలపై దాడులు చేశారో ఖబడ్దార్

### బీఆర్ఎస్ నాయకులకు రామచందర్ రావు వార్నింగ్

### మీడియా సంస్థలపై, మీడియా ప్రతినిధులపై, అమాయక ప్రజలపై దాడులు, బెదిరింపులు చేశారో...

### వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవించే పార్టీ బీజేపీ

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



మీడియా సంస్థలపై బీఆర్ఎస్ దాడులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలపై బీఆర్ఎస్ మూకలు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు పోలీసుల నంచి సమాచారం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. ప్రజలు ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించినా బుద్ధి రాలేదన్నారు. మీడియా సంస్థలపై గులాబీ శ్రేణుల దాడులు దుర్మార్గమని వ్యాఖ్యలు చేశారు. మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి సంస్థలకు రక్షణ కల్పించాలని బీజేవైఎం కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశారు. ఏదైనా తప్పుగా రాస్తే న్యాయపరంగా చర్యలు తీసుకోవాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులు చేస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.


**బీఆర్ఎస్ నేతలకు హెచ్చరిక..**

ఇకపై మీడియా సంస్థలపై, మీడియా ప్రతినిధులపై, అమాయక ప్రజలపై దాడులు, బెదిరింపులు చేశారో ఖబడ్దార్.. అంతు చూస్తామని హెచ్చరించారు. మీడియా సంస్థలను బీజేపీ గౌరవిస్తోందన్నారు. తమకు వ్యతిరేకంగా రాసినా, కథనాలు ప్రచారం చేసినా తప్పులుంటే సరిదిద్దుకుంటామని తెలిపారు. వార్తలపై అభ్యంతరాలు ఉంటే ఇతర పద్ధతుల ద్వారా కండనలు ప్రతిస్పందనలు ఇవ్వవచ్చని అలా ముందుకు వెళతామే తప్ప దాడులు చేయబోమని చెప్పారు. ఎందుకంటే వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవించే పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. 'మీడియా సంస్థలపై దాడులు చేశారో ఖబడ్దార్... టీ న్యూస్ అంతు చూస్తాం' అంటూ బీఆర్ఎస్ నేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వార్నింగ్ ఇచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీద పట్టా అందుకున్న డాక్టర్ గొపగాని విక్రమ్

### హర్షం వ్యక్తం చేస్తున్న అంబాల గ్రామ ప్రజలు

**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**



కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకొత్సవంలో భాగంగా తెలంగాణ ఉద్యమంలో రాజకీయ పార్టీల పాత్ర పెట్టుకోవడం 2001-2024 అనే అంశంపై సమర్పించిన పరోశోధనకి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రతాప్ రెడ్డిల చేతుల మీదుగా గోపగాని విక్రమ్ డాక్టరేట్ పట్టాను అందుకోవడ జరిగింది. ప్రస్తుతం విక్రం కమలాపూర్ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా అంబాల గ్రామ ప్రజలతో పాటు స్నేహితులు, బంధువులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జై భీమ్
POWER OF PEOPLE



# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే

**దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం**

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.

# కాంతారా..ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్




కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ – చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.



# సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా

**స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన**

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు– గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడుపొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు–ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు– గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే... వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి' అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు– పెడుతున్నారు.

# కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం

టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు– సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు–న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చుని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.

